PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 16-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :43 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## కర్నూలు పర్యటన..
## తెలుగులో ప్రధాని మోదీ ట్వీట్

దిల్లీ: కర్నూలు పర్యటన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ట్వీట్ చేశారు. "అక్టోబర్ 16న నేను ఆంధ్రప్రదేశ్‌లో ఉంటాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానంలో పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి" అని 'ఎక్స్'లో ప్రధాని పేర్కొన్నారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు ఏపీ సర్కారు అన్ని విధాలా ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రుల ఉన్నత స్థాయి బృందం ఇప్పటికే నంద్యాలకు చేరుకొని ఏర్పాట్లపై సమీక్షించింది. మోదీ పర్యటనను చరిత్రాత్మక పర్యటనగా గుర్తుండిపోయేలా విజయవంతం చేయాలని మంత్రులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల శ్రేణులు ఎలా పనిచేయాలనే దానిపై దిశానిర్దేశం చేశారు.

## త్వరలో వందేభారత్ 4.0: కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



## కరూర్ తొక్కిసలాట..

విజయ్ ఆలస్యంగా రావడమే కారణం: స్టాలిన్



## 'పేరు' తెచ్చిన పొరబాటు.. ఆ కంపెనీలోకి రూ.4300 కోట్లు!

పేరులో ఏముంది..? అనుకోవడానికి లేదు. ఈ విషయం ఎల్‌జీ సంస్థలో షేర్లు కొన్న ఇన్వెస్టర్లకు బాగా తెలిసొచ్చింది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ స్టాక్ మార్కెట్‌లో బంపర్ లిస్టింగ్ అయిందిగా.. ఇప్పుడేంటి సమస్య అనిపిస్తుందా..? ఇక్కడే 'పేరు'తో చిక్కొచ్చింది. ఆ పొరబాటు విలువ అక్షరాలా రూ.4,372 కోట్లు .



## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




సన్నూటీని ఢీకొన్న టిప్పర్...ముగ్గురు దుర్మరణం

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**త్వరలో అక్రిడిటేషన్ పాలసీ**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. భాజపా అభ్యర్థి ఖరారు



## బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు



బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం



## సంగారెడ్డి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత



# జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ నామినేషన్ కోసం బయలుదేరేముందు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మేకార్తి దినపత్రి అక్టోబర్
హైదరాబాద్

జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీల మధ్యలో జరుగుతున్న ఎన్నిక కాదు, ఈ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల ఎన్నిక కాదు.పదేండ్ల అభివృద్ధి, పాలనకి, రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక. పదేండ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాబందు పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక.జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారు. సునీత గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ. 2500 ఇస్తుందని ఆశిస్తున్నారు.లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారు. ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు చూస్తున్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు చూస్తున్నారు.మూతపడుతున్న బస్తీ దావఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాద్‌లో కట్టలేదు. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తున్నాయి.కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారు. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నారు.తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారు.దళిత బంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారు.మా అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నది.కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన



రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నది. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నది.అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నది.రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్. హైదరాబాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొందిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉన్నది.గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని మా పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్ కి మన టికెట్ కేటాయించడం జరిగింది.సునీత కి సహాయం కోసం పార్టీ కీలక నాయకులంతా పనిచేయాలని కేసీఆర్ ఆదేశించారు. అందరి ఆశీర్వాదాలతో సునీత ఎన్నికల్లో గెలవబోతున్నారు.

# దుబాయ్ లో అనుమాన స్థితిలో నాగంపేట వాసి మృతి.

**– బుధవారం రోజున స్వగృహానికి మృతదేహం**

మేకార్తి దినపత్రిక అక్టోబర్
15 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మి




బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లిన ఓ యువకుడు అనుమాన స్థితిలో మృత్యువు కబలించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంట తేడా పెట్టిస్తున్న యి. నాగంపేట గ్రామానికి చెందిన బిట్ల తేజ(24) గతంలో ఇంటర్ పూర్తి కావడంతో ఇంటి పరిస్థితులు బాగోలేక ఒక సంవత్సరం పాటు పెట్రోల్ బంకులో పనిచేసి, ఇంట్లోకి సరిపడ డబ్బులు వస్తలేవు అని,ఉపాధి నిమిత్తం 6 నెలల క్రితం దుబాయ్ కి వెళ్లడం జరిగింది. కొన్ని రోజులు పని చేసిన తర్వాత, అక్కడి వాతావరణం ఆహారం,పడక నానా వస్తువులు పడ్డాడు. నెలరోజుల క్రితం ఇంటికి వస్తానని రూమ్ నుంచి బయటకు వచ్చి షాపింగ్ వెళ్ళగా, ఎంతకు రూముకు తిరిగి రాకపోవడంతో ఎక్కడ కనిపించలేదు. పది రోజుల క్రితం అనుమాన స్థితిలో మృతి చెందినట్లు, వారి స్నేహితులు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో,కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాన్ని బుధవారం రోజున తన స్వగృహం చేరడంతో అటు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల రోదనలు మిన్నంటాయి. ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారి కుటుంబ సభ్యులు ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# హుస్నాబాద్ పట్టణంలో ఉన్న ఎస్సీ మరియు బీసీ హాస్టల్ అద్దె భవనంలో ఉన్న హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించాలి.

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 15
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ప్రథమ మహాసభలు ఈనెల 25, 26, 27వ తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగబోతున్న సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాచారం శేఖర్ గుడికందుల రవి ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ సంక్షేమ మరియు గురుకుల హాస్టల్ విద్యార్థుల సమస్యలను వారి యొక్క స్వరాలతో తెలుసుకొని వారితో మా స్వరాలను కలిపి ఈ నిద్రపోతున్న ప్రభుత్వాలను తట్టి లేపాలని హాస్టల్ విద్యార్థుల స్వర యాత్ర నిర్వహిస్తున్నాం. దీనిలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఎస్సి బాలుర బీసీ బాలుర హాస్టల్ ని సందర్శించి విద్యార్థులు, వార్డెన్ మరియు సిబ్బందితో మాట్లాడి వారు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

# సీపీఆర్ పై అవగాహన తప్పనిసరి

**– అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**– జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగులు, సిబ్బందికి సదస్సు**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ – 15
సిరిసిల్ల ప్రతినిధి



సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. సీపీఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ఈ నెల 13 వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలోని ఆడిటోరియంలో బుధవారం అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్వయంగా సీపీఆర్ చేసి చూపించగా, ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయినప్పుడు వారికి సీపీఆర్ చేసినట్లయితే ప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని, సీపీఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలని పేర్కొన్నారు.కార్డియాక్ అరెస్టు అయిన వారి వివరాలు 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని తెలిపారు. పలువురు ఉద్యోగులతో సీపీఆర్ విధానాన్ని తెలుసుకున్నారు. పలువురు ఉద్యోగుల అనుమానాలు నివృత్తి చేశారు.సీపీఆర్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు, స్పందనలో కీలకమైనదని, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని తెలిపారు.అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత,వైద్యులు, జిల్లా అధికారులు, ఇతర శాఖల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల, సుభాష్ నగర్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం పురస్కరించుకొని, సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే నినాదంతో డి డబ్ల్యూ ఓ లక్ష్మీరాజం ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి



పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోషకాహారంపై పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఆయిల్ మరియు షుగర్ వాడకాన్ని తగ్గించాలని, మంచి పోషణ ఆహారం కలిగిన పాలు, పండ్లు ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. గర్భిణీలో బాలింతలు యుక్త వయసులో ఉన్న బాలికలు ప్రతిరోజు తప్పనిసరిగా ఆకుకూరలను విధిగా వాడాలని సూచించారు. అలాగే ప్రతిరోజు పాలు ఎగ్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను, శిశువు ఎదుగుదల లో మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్ దివ్య, డిసిపిఓ కవిత, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలు, గర్భిణీలు,బాలింతలు తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

# రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

**– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**– 200 యూనిట్ల పాడి గేదెలు ఇప్పటికే పంపిణీ చేశాము**

**– ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించేందుకు చర్యలు**

**– మల్కపేట రిజర్వాయర్ తో సాగు నీరు విడుదల చేశాము**

**– కోనరావుపేట మండలం పల్లిమక్తలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ**

**– హాజరైన కలెక్టర్ ఎం హరిత**


మేకార్తి దినపత్రిక అక్టోబర్ 15
కోనరావుపేట



రైతులు పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం పల్లిమక్తలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ ఎం. హరిత హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతులు వ్యవసాయంతోపాటుగా పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ పై 200 యూనిట్ల గేదెలను రైతులకు ఇటీవల పంపిణీ చేశామని గుర్తు చేశారు. పశు సంపదను కాపాడితే రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న రైతులకు పశువులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. మధ్య మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు పాడి పరిశ్రమ కింద ఉపాధి కల్పించేందుకు ఇటీవల ఆ శాఖ మంత్రిని కలిశామని వివరించారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని విప్ తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని విప్ తెలిపారు. సాగుకు అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీరు అందించి పంటలను కాపాడమని గుర్తు చేశారు. ఈ ఏడాది రిజర్వాయర్ లో రెండు టీఎంసీల నీటిని నిలువ ఉంచామని, వచ్చే ఏడాది మూడు టీఎంసీల నీటిని నిలువ పెట్టనున్నామని పేర్కొన్నారు. కాలువలు పూర్తి చేసి కోనరావుపేట మండలంలోని దాదాపు 10 గ్రామాలకు సాగునీటిని అందించామని గుర్తు చేశారు. మల్కపేట కు రూ. 12 కోట్ల బిల్లులు చెల్లించామని తెలిపారు.రుద్రంగి కలికోట సూరమ్మ చెరువుకు రూ. 75 కోట్లు మంజూరు చేయగా, పనులు వేగంగా ముందుకు వెళ్తున్నాయని విప్ వెల్లడించారు. నాగారానికి రోడ్డు వేయించామని, పల్లిమక్తలో రూ. 1 కోటి 50 లక్షలతో రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ ఎం. హరిత రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ ఎం హరిత పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడారు. వ్యవసాయంతో పాటుగా రైతులు అనుబంధంగా పశువులను పెంచుకోవడంతో ఆర్థికంగా మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వపరంగా అర్హులైన రైతులకు పశువులు, కోళ్లు ఇతర జీవాలను ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గాలికుంటు వ్యాధి నివారణే లక్ష్యంగా ప్రభుత్వం టీకాలు పంపిణీ చేస్తుందని వెల్లడించారు. పశువుల పెంపకందారులు తమ గ్రామాల్లో పశు వైద్యాధికారులు నిర్వహించే శిబిరాలకు జీవాలను తీసుకెళ్లి టీకాలు వేయించాలని సూచించారు. పశువులు ఉండే పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దీంతో అవి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు పశువుల పెంపకం దారులు ఏటా అందజేసే టీకాలను జీవాలకు వేయించాలని సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ఫ్యాక్స్ చైర్మన్ బంద నర్సయ్య , తహసీల్దార్ ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు

# మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు

మేకార్తి దినపత్రిక అక్టోబర్
15 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మి



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రముఖ వైద్యులు సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కళాశాల లోని విద్యార్థిని విద్యార్థులకు సామాజిక భావోద్వేగా పరిస్థితులు సంబంధించిన మరియు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ సిహెచ్ఓ రమేష్ , వైద్య సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా!

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**

ఎందరో మహానుభావుల జీవితములు మనకు మార్గదర్శనములు, నిరంతర స్ఫూర్తిదాయకములు. అటువంటి ఎన్నో విషయములు పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ డా॥చాగంటి కోటేశ్వర రావు మాటలలో...

అనేక సందర్భములలో, అనేక ప్రవచనములలో పూజ్య గురుదేవులు "భారతరత్న", మాజీ భారతదేశాధ్యక్షులు, అబ్దుల్ కలాం జీవితములోని అనేక ఆదర్శప్రాయమైన విషయములు, ఆయన శీల వైభవముల గురించి ప్రవచించిన అనేక విశేషములు ఏ .పీ .జే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా, వారికి నివాళు లర్పిస్తూ...భారత రాష్ట్రపతి స్థానమును అలంకరించి, పదవి నుంచి దిగిపోతున్నప్పుడు "మీరు మళ్ళీ రాష్ట్రపతి కావాలి" అని దేశ విదేశముల నుంచి కొన్ని కోట్ల సందేశములను అందుకున్న మహానుభావుడు అబ్దుల్ కలాం ఆయన తన జీవిత చరిత్ర "వింగ్స్ ఆఫ్ ఫైర్" అన్న పుస్తకము వ్రాసుకుంటూ దాని ఉపోద్ఘాతములో ఒకమాట వ్రాసుకున్నారు – ఆయన చిన్నతనములో రామేశ్వరములో ఉండేవారు. రెండవ ప్రపంచ యుద్ధము జరుగుతున్న రోజులలో గోధుమలు రేషన్లో ఎక్కువ దొరికేవి కాదు. ఉన్న వాటితో వారి అమ్మ ఇంట్లో అందరూ రాత్రి తినడానికి రొట్టెలు చేసారు. ఆమె చిన్న పిల్లవాడైన కలాం తినవలసిన రొట్టెలు అక్కడ పెట్టారు. చదువుకుంటున్న ఆయన వచ్చి రొట్టెలు తిని, బావున్నాయి అని. "అమ్మా! ఇంకా ఉన్నాయా" అన్నారు. వారి అమ్మ తన రొట్టెలు కలాం కి ఇచ్చేసారు. ఆయన తినేసారు. ఆమె తినడానికి రొట్టెలు లేవు. తరవాత కలాం అన్న వచ్చి "నీకు బుద్ధి ఉన్నదా? అవి అమ్మ తినవలసిన రొట్టెలు. చూసుకోనక్కరలేదా? మళ్ళీ చేసుకోవడానికి రేషను వలన గోధుమలు లేవు" అన్నారు. కంటినిండా నీరు కుక్కుకుని నిలబడిపోయిన కలాం ని చూసి అమ్మ వంగి ముద్దు పెట్టుకుని "నాన్నా! నువ్వు తింటే నా కడుపు నిండిపోయింది. కానీ నేను పెట్టిన ఈ రొట్టెలు నీలో రక్తమై, అమ్మ పొంగిపోయే కొడుకువి కావాలి" అని అడి "నువ్వు కోరిన కోరికకు, నా జీవితములో ఎంతో సాధన చేసి శాస్త్రవేత్తనై, అంతరిక్ష శాస్త్రములో భారతదేశానికి స్వావలంబన కల్పించాను. భారత రాష్ట్రపతి అయ్యాను. ఈ శరీరమును విడచి పెట్టేరోజు ఒకటి వస్తుంది. ది డే ఆఫ్ ఫైనల్ జడ్జ్ మెంట్ అని, చిట్టచివర భగవంతుడు తీర్పు చెప్పే రోజు వస్తుంది. అమ్మా ! నేను శరీరము విడచి పెట్టిన తరవాత నువ్వు ఏ లోకములో ఉన్నా నీ రొట్టెలు కూడా పెడితే పెరిగిన నేను, మళ్ళీ వచ్చి నీ పాదములకు నమస్కరిస్తాన"ని వ్రాసుకున్నారు. అందుకే అబ్దుల్ కలాం ఇప్పటికీ అంత గౌరవమును పొందగలి "ఇండామిటబుల్ స్పిరిట్" అని అబ్దుల్ కలాం ఒక పుస్తకము వ్రాసుకున్నారు. అందులో కలాం చిన్నతనములో ఆయన తండ్రి ఇంట్లో లేనప్పుడు ఎవరో ఒక వస్తువు బహుమానముగా తెచ్చి అక్కడ పెట్టి 'మీ నాన్నకి ఇవ్వండి' అని వెళ్ళిపోతే అది చదువుకుంటున్న చిన్నపిల్లవాడైన కలాంగారు తెలియక తీసుకున్నారు. కలాం తండ్రి తిరిగి వచ్చి, 'ఇది ఎక్కడిది?' అంటే 'ఎవరో వచ్చి మీకు బహుమానంగా ఇచ్చారు' అని చెపితే ఆయన పిల్లవాడిని ఈడ్చి ఒక లెంపకాయ కొట్టి 'అలా తీసుకోకూడదు బుద్ధి లేదా! అలా కారణము లేని బహుమానములు చివరకు దాస్యమునకు కారణము అవుతాయి. వాళ్ళమాట వినవలసి వస్తుంది. ఎందుకు పుచ్చుకున్నావు? మా నాన్నకి ఇవ్వమని చెప్పాలి తప్ప పుచ్చుకోవడానికి నువ్వు ఎవరు?' అన్నారు. "మా నాన్న ఆనాడు కొట్టిన దెబ్బ జీవితములో ఎప్పుడూ పరాకుగా ఉండేట్లుగా, బహుమానములు, పొగడ్తల విషయములో చాలా జాగ్రత్తగా ఉండేట్లుగా, ఈనాడు నేను ఇలా ఉండేట్లుగా నన్ను తీర్చి దిద్దింది" అని ఎంతో విధేయతతో వ్రాసుకున్నారు. తండ్రి పట్ల గౌరవముతో ఆయనను అర్థము చేసుకున్నవాళ్ళు కలాం లా మహితాత్ములు అయ్యారు. శారీరక, మానసిక వికలాంగులైన బాలలకు హైదరాబాద్లో ఆటల పోటీలు జరుగుతున్నాయి. ఆ కార్యక్రమానికి కలాం ముఖ్యఅతిథిగా వెళ్లారు. 9 మంది పిల్లలకు పరుగు పందెం పెట్టారు. తుపాకీ శబ్దంతో పందెం ప్రారంభమైంది. వాళ్లకున్న ఓపిక, సౌకర్యాన్ని బట్టి వాళ్లు కుంటుకుంటూ వెడుతున్నారు. ఒకపిల్ల రెండోసారి కూడా కిందపడి లేవలేక ఏడుస్తున్నది. పోటీలోనే ముందు పోతున్న మరో పిల్ల ఇది చూసి వెనక్కొచ్చేసింది. వచ్చి ముద్దు పెట్టుకుని... "ఈ ముద్దుతో నీ బాధ తీరిపోయింది. ఏడవకు. నేనున్నా నీతో" అంది. ఇది చూచి మిగిలిన ఏడుగురూ వెనక్కి వచ్చేశారు. పడిపోయిన పిల్ల చేయి పట్టుకుని లేపారు. తొమ్మిదిమందీ కలిసి జడ్జీల వంక చూస్తూ... "మాకు ఏ బహుమతీ అక్కర్లేదు. మేం కలిసికట్టుగా ఉంటాం. మాకది చాలు. మీరు బహుమతి ఇవ్వాలనుకుంటే అందరికీ ఇవ్వండి లేదా తిరస్కరించాలనుకుంటే అందర్నీ తిరస్కరించండి" అన్నారు. కలాం కంట కన్నీళ్లు బొటబొటా రాలాయి. కలాం తర్వాత సభల్లో విద్యార్థులతో మాట్లాడేటప్పుడు ఇది చెప్పి, అలాంటి టీం స్పిరిట్ పెంపొందించుకోమని చెబుతుండేవారు. మీరు కూడా అలా ఒకరికొకరు చెయ్యి పట్టుకుని నడవండి. ఒకరికొకరు ఆదర్శం కండి. మీరు మంచి మాటలు చదవండి. పక్కవాడికి చెప్పండి. మంచిమాటలతో మనుషులను, మనసులను సంస్కరించండి. మీరు ఏ ఉద్యోగంలోకి ఏ పదవిలోకి వెళ్లాలని కాదు, మిమ్మల్ని అందరూ ఎలా గుర్తుంచుకోవాలనుకుంటున్నారో నిర్ణయించుకోండి. అందుకే అబ్దుల్ కలాం అంటారు... "ఒక చిన్న కాగితం తీసుకోండి. దాని మీద మీరు ఆదర్శంగా తీసుకున్న వ్యక్తి పేరు రాయండి. అతన్ని అనుసరించండి. అతనికి ఋణపడి ఉన్నామనుకోండి. మీరేదయినా మంచి పని చేస్తే ఆయనను గుర్తు తెచ్చుకోండి. ఆ పని చేసినందుకు మిమ్మల్ని చూసి ఆయన గర్విస్తాడని భావించుకోండి. మీరు ఆ పని చేసిన తరువాత, అది ఏదైనా కావచ్చు, అన్యాయం మీద పోరాటం కావచ్చు, ఒక అన్వేషణ కావచ్చు, ఒక ఆవిష్కరణ కావచ్చు. మీరు అందరికీ శాశ్వతంగా గుర్తుండిపోతారు. మీ జీవితమే నలుగురికీ ఆదర్శప్రాయం కావచ్చు. రేపు పొద్దున అది మానవ చరిత్రలో అది ఒక మరిచిపోలేని పేజీ కావచ్చు."ఒకసారి కలాంగారు ఒక కాన్వెంట్‌కు వెళ్లారు. అంతా చిన్ని చిన్ని పిల్లలు. వీళ్లకేం తెలుస్తుందకుంటూనే... "పిల్లలూ, జాతీయ సమైక్యత (నేషనల్ ఇంటిగ్రేషన్) అంటే ఏమిటో మీకేవయినా తెలుసా" అని అడి. ఎవ్వరూ చెప్పలేదు. ఇంతలో ఒక చిన్న పిల్లాడు చెయ్యెత్తాడు. మైక్ పుచ్చుకుని వాడిలా అన్నాడు... "ఒక అడవి ఉంది. చాలా పక్షులు, జంతువులున్నాయి. ఉన్నట్టుండి అడవికి నిప్పంటుకుంది. అన్నీ పారిపోతున్నాయి. ఒక చిన్న గోరింకంత పిట్ట దగ్గర్లో ఉన్న ఒక చెరువు దగ్గరకెళ్లి ముక్కుతో నోటి నిండా నీళ్లు పట్టుకుని వచ్చి మంటల మీద చల్లుతున్నది. మంటలన్నాయి కదా... "ఓసి పిచ్చిదానా, నా దెబ్బకు పులులు, సింహాలే పారిపోతున్నాయి. నీవు ఒక్కో చుక్క పోస్తుంటే నేను ఆరిపోతానా" అని వెటకారం చేసింది. దానికా చిన్న పిట్ట "నేను నీరు పోయడాన్ని పారిపోతున్న జంతువులన్నీ చూసి వెనక్కి వచ్చి నీళ్లు తెచ్చి నీ మీద పోస్తే నీవుండవని గుర్తుపెట్టుకో" అని కోపంగా అంది. అన్ని భేదాలు మరిచి అవన్నీ అలా కలసి నీళ్లు తెచ్చిపోయడమే జాతీయ సమైక్యత! అదే నాకు అర్థమైన సమైక్యత సార్" అని చెప్పాడు. కలాంగారు ఆ పిల్లవాడిని ఎత్తి కౌగిలించుకుంటూ... ఇటువంటి పిల్లలు కావాలి దేశానికి అంటూ పొంగిపోయారు. ఇవన్నీ "ఇన్‌డామిటబుల్ స్పిరిట్" అనే తన గ్రంథంలో రాసుకున్నారు. మీరూ చదవండి. స్ఫూర్తి పొందండి. ఇటువంటి వాటితో మీరూ దిశా నిర్దేశం చేసుకోండి.



## మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన



" కొమురవెల్లి కేజీబీవీ స్కూల్ / కాలేజ్ విద్యార్థినిలకు... బాలికల, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సీఐ ఎల్. శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, హుస్నాబాద్ షీటీమ్ బృందం

**తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని ఇష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి**

**తలదించుకొని చదువు తలెత్తుకొని బతుకు**

**అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు**

**విద్యార్థి దిశ చాలా కీలకం సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు**

**చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు**

**గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు**

**నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది**

**సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 15**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

చేర్యాల సిఐ శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు కానీ షీ టీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ స్పెషల్ ఆఫీసర్ నీరజ, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వారికి నో డీసీసీ చాన్స్..!!

**– మీనాక్షి నటరాజన్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 15**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



ప్రస్తుతం డీసీసీలుగా పని చేస్తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లో రెండోసారి అవకాశం లేదని ఏఐసీసీ వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.తెలంగాణ కాంగ్రెస్?లో డీసీసీల ఎంపిక కోసం కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో ఇవాళ డీసీసీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్ , మహేష్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు డీసీసీ అధ్యక్షులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ఆర్గనైజేషన్ ఇంచార్జ్ కేసీ వేణుగోపాల్ ఆదేశాలను వారికి తెలియజేశారు. డీసీసీ అధ్యక్షులుగా దరఖాస్తులు చేసుకునే వారు కనీసం 5 ఏళ్ల పాటు నిరంతరంగా పార్టీలో క్రమశిక్షణతో పని చేసి ఉండాలని అలా లేని వారిని ఏఐసీసీ పరిశీలకులే తొలగిస్తారని వెల్లడించారు.పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధుల దగ్గర బంధువులకు కూడా అవకాశాలు లేవని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. డీసీసీల ఎంపిక కోసం అధిష్టానం పంపించిన ఏఐసీసీ పరిశీలకులతో ఏ నాయకులు వ్యక్తిగత సంభాషణలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని సమావేశాలు అక్కడి నాయకుల ఇళ్లల్లో, వారి స్వంత కార్యాలయాల్లో పెట్టారాదని కేవలం పార్టీ కార్యాలయం లేదా అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతంలోనే సమావేశాలు నిర్వహించాలన్నారు. అలాగే ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓట్ చోరీ కార్యక్రమంలో గ్రామంలో కనీసం వంద మంది సంతకాలు చేయించి పంపించాలని సూచించారు.

## గాయత్రీ విద్యానికేతన్ లో ఘనంగా అంబిషన్ డే వేడుకలు

**– డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని "అంబిషన్ డే"**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**




కార్యక్రమం స్థానిక గాయత్రి విద్యానికేతన్ అమర్ నగర్ లో నిర్వహించడం జరిగింది.గాయత్రి విద్యా నికేతన్ పాఠశాలలో భారత దేశ గర్వకారణమైన శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థుల కోసం "అంబిషన్ డే" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు .కలాం ఎప్పుడూ చెప్పినట్లు ూ "కలలు కనండి%ొ% వాటిని సాధించేందుకు ఆచరణలో కృషి చేయండి" ూ అనే సందేశం పిల్లల జీవితాల్లో నిలిచేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కలలు ఏమిటి, తాము ఎలా ఎదగాలనుకుంటున్నారు, ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రస్తుతం ఏ విధంగా శ్రమిస్తున్నారు అనే విషయాలను తమ మాటల్లో నమ్మకంతో వ్యక్తపరచి అందరినీ ప్రేరేపించారు.కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ మన మాజీ రాష్ట్రపతి అయిన అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు వారు మన దేశ రక్షణ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, మన దేశం సాంకేతికంగా స్వతహాగా ఎదిగేటట్టుగా కూడా ఎన్నో గణనీయమైన మార్పులు చేపట్టారని, ఈరోజు ప్రపంచంలోనే మన దేశం గర్వించదగ్గ స్థానంలో నిలబడేందుకు అబ్దుల్ కలాం కృషి ఎంతో ఉందని కొనియాడారు. కరస్పాండెంట్ శ్రీమతి రజని అబ్దుల్ కలాం జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని చిన్నప్పటినుండే పిల్లల్లో వారి యొక్క ధ్యేయం పట్ల మనం ఒక ఆలోచన చిగురింపజేసి అది సాధించేందుకు వారు కృషి చేసే విధంగా మన తోడ్పాటున అందించాలని, అబ్దుల్ కలాం జీవితాన్ని ఆశయంగా తీసుకోవాలన్నారు. ఎదగాలనే సంకల్పం మనసులో ఉంటే ఎటువంటి పరిస్థితుల్లోనైనా మనం మన ఆశయాన్ని సాధించగలమని సందేశాన్ని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పిల్లలు డాక్టర్, లాయర్, ఇంజనీర్, న్యాయాధికారి, రైతు ,శాస్త్రవేత్త, పోలీస్ అధికారి మరియు ఆర్మీ అధికారిగా పిల్లలు వారి యొక్క ఆశయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్

**- 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించిన ఘనత ప్రభుత్వానిదే**
**- రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో అత్యదిక దిగుబడి**
**- దిగుబడి లోనే కాదు కొనుగోలులోను రికార్డే**
**- ధాన్యం కొనుగోలుకు రూ.23 వేల కోట్లు**
**- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**- హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ - 15 సిరిసిల్ల ప్రతినిధి

ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సృష్టించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ 2025-26 లో ధాన్యం, ఇతర పంటల సేకరణ పై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి బుధవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, వ్యవసాయ శాఖా కార్యదర్శి సురేంద్ర మోహన్, రవాణాశాఖా కమిషనర్ రఘునందన్ రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పాల్గొనగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ ఎం హరిత హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేశంలోని 29 రాష్ట్రాలలో,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇంతటి దిగుబడి రాలేదని ఆయన వెల్లడించారు.వ్యవసాయం పట్ల రైతాంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోటే ఇంతటి ఉత్పత్తి సాధ్యపడిందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా చూడాలని సూచించారు.148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో వ్యవసాయ చరిత్రలోనే రికార్డ్ నమోదు చేసుకోవడమే కాకుండా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం కూడా కొత్తకొత్త రికార్డ్ అవుతుందని ఆయన చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విదంగా భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు ప్రక్రియ చెపట్టినందున విజయవంతం చేయడంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రూ. 22 నుంచి నుండి 23 వేల కోట్లను వెచ్చించి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.అందులో 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు,40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకాలు కొనుగోలు చేయనున్నట్టు ఆయన వెల్లడించారు.మొత్తం 66.8 లక్షల ఎకరాలలో ఉత్పత్తి అయిన ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అందులో 4,259 ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా,3,517 ఐ కే పి కేంద్రాల ద్వారా,ఇతర సంస్థల ద్వారా మరో 566 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఇంత పెద్ద ఎత్తున దిగుబడి రావడం అంతే పెద్ద ఎత్తున కొనుగోళ్లు చెపడుతున్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు సమన్వయం చేసుకొని చర్యలు చేపట్టాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు పూర్తి స్థాయిలో రవాణా వసతి ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కొనుగోలు చేసిన ధాన్యం తాలూకు వివరాలు నమోదు అయిన 48 గంటల వ్యవధిలో చెల్లింపులు ఉంటాయన్నారు.మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్ ను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికే కామారెడ్డి, నిజామాబాద్, మెదక్,సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో 1205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరిక్షంచకుండా చర్యలు చేపట్టడంతో పాటు కొనుగోలుకు సంబంధించిన అన్ని పరికరాలు అమర్చు కోవాలని ఆయన ఆదేశించారు.గత అనుభవలను పరిగణనలోకి తీసుకుని వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి 48 నుండి 72 గంటల వ్యవధిలో రైతులకు నగదు చెల్లింపులకు వీలుగా తూకం నుండి డేటా ఎంట్రీ వరకు సమయపాలన పాటించాలన్నారు.వాతావరణం మార్పులు,వర్ష సూచనలను పౌర సరఫరాల అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షం వస్తే ధాన్యం పాడవకుండా ఉండేందుకు గాను టార్పలిన్ లను ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తనతో పాటు పౌర సరఫరాల శాఖా కమిషనర్ ను సంప్రదించాలన్నారు.24 గంటలు తాను అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తితే 1800-425-00333/1967 హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు జిల్లా కేంద్రం నుండి కొనుగోలు కేంద్రాల వరకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా ఎన్నో సవాళ్ళను ఎదురు కుంటేనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేశామన్నారు.ప్రస్తుత వానాకాలంలో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి వచ్చిన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ,వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రత్యేక దృష్టితో సారించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ ఓ చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవి పల్లి మున్నూరు కాపు సంఘం సభ్యులకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ సభ్యత్వ కార్డులు పంపిణీ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిద్దిపేట్ టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్



మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు మరియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుల చే పంపిణీ చేయడం జరుగుతుంది. ఇందులో మున్నూరు కాపు సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది



**- చిత్తశుద్ధి లేని శివ పూజ లాంటిది**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

పార్లమెంట్ లో చేయాల్సిన పనిని శాసన సభలో చేసి నెపాన్ని ఇతరుల మీద తోసేసే కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసిన మాగంటి సునీత ఆమెతో పాటు కార్యాలయానికి వెల్లిన ఎమ్మెల్యేలు కేటీఆర్, తలసాని యాదవ్, పద్మారావు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి...

## మోదీ జి బిజెపి ప్రభుత్వం రోజువారీ నిత్యావసరాలు,

మేకార్తి దినపత్రిక అక్టోబర్



గృహోపకరణాలు, పాదరక్షలు, ఫర్నిచర్ మరియు వాహనాలు సహా 360 కి పైగా ఉత్పత్తులపై జిఎస్టి రేట్లను తగ్గించడంతో పండుగ ఆనందం కొనసాగుతోంది. రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 1.54%కి తగ్గింది, ఇది ఎనిమిది సంవత్సరాలలో అత్యల్పం. ఈ దీపావళికి పౌరులు ఎక్కువ పొదుపులు మరియు బలమైన కొనుగోలు శక్తిని ఆస్వాదిస్తున్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ మరియు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే దీనిని సాధ్యం చేయగలరు.బీజేపీ అంటే దేశ అభివృద్ధి మాత్రమే.

# తుప్పల్లో ఉందని చీప్‌గా చూడొద్దు

**- నమిలి తిన్నారంటే కిడ్నీల్లో రాళ్లు పిండి అవ్వాల్సిందే**

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 15 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



మూత్రపిండాల్లో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్యకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరగడం. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. మూత్రపిండాల్లో రాళ్ల వల్ల మూత్రపిండాల వైఫల్యం ప్రమాదం కూడా పెరుగుతుంది.మూత్రపిండాల్లో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్యకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరగడం. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. మూత్రపిండాల్లో రాళ్ల వల్ల మూత్రపిండాల వైఫల్యం ప్రమాదం కూడా పెరుగుతుంది. అందువల్ల, యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. మందులతో పాటు, మీరు కొన్ని ఆయుర్వేద మూలికలతో అలాగే.. మీ ఆహారంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించవచ్చంటున్నారు ఆయుర్వేద నిపుణులు..అలాంటి ఆయుర్వేద మూలికలలో తిప్ప తీగ ఒకటి.. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తిప్పతీగను ఆయుర్వేద మందుల్లో కూడా విరివిగా వాడతారు.. మీరు యూరిక్ యాసిడ్ సమస్యతో పోరాడుతుంటే తిప్పతీగ ఆకులు, వేర్లు ప్రయోజనకరంగా ఉంటుంది. గిలోయ్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ అంశాలు పుష్కలంగా కనిపిస్తాయి. ఇది యూరిక్ యాసిడ్ లక్షణాలను తగ్గిస్తుంది.తిప్పతీగను రోజూ వాడటం ప్రయోజనకరంగా ఉంటుంది. తిప్పతీగ తాజా ఆకులు, కాండం కోసి బాగా ఎండబెట్టి పొడిగా రుబ్బుకోవాలి. 1 గ్లాసు నీరు, కొంచెం పొడిని ఒక గిన్నెలో వేసి సగం అయ్యే వరకు మరిగించాలి. తరువాత దానిని వడకట్టి త్రాగాలి. ఇది క్యాన్సర్, మధుమేహాన్ని కూడా నివారిస్తుంది.

### ఎన్నో సమస్యలకు తిప్పతీగ రామబాణం

తిప్పతీగలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, మధుమేహం, గుండె జబ్బులను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు.

# రాజన్న ఆలయ అభివృద్దే ప్రధాన ఎజెండాలి

**- అందరి సలహాలు, సూచనల మేరకు పనులు**
**- 19న వేములవాడకు శృంగేరి పీఠాధిపతి రాక**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- వేములవాడ ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులపై సమీక్ష సమావేశం**
**- భక్తులకు రాజన్న ఆలయ ఆవరణలో ఎల్ ఈ డీ స్క్రీన్/ ప్రచారథంలో దర్శనం**
**- హాజరైన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, వీటీఏడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ ఎం. హరిత, ఎస్పీ మహేష్ బి గితే**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 15 వేములవాడ,



రాజన్న ఆలయ అభివృద్దే ప్రధాన ఎజెండా అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి, ఈ నెల 19 వ తేదీన శృంగేరి పీఠాధిపతి విదు శేఖర భారతి స్వామి వారి రాక సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై వేములవాడలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, వీటీఏడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ ఎం. హరిత, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు భక్తుల విశ్వాసాలు, అభిప్రాయాలు, పండితులు ఇతర ప్రముఖుల సలహాలు సూచనలు మేరకు చేపడుతున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల సహకారంతో పనులు ముందుకు సాగుతున్నాయని వివరించారు. మొదటి దశలో రూ. 76 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, రూ. 35 కోట్లతో అన్నప్రసాద వితరణ శాల, రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి విస్తరణ చేస్తామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ పనులపై ప్రతి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీకిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19వ తేదీన శృంగేరి పీఠాధిపతి విదుశేఖర భారతి స్వామి రానున్నారని వెల్లడించారు. ఈ మేరకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించామని పేర్కొన్నారు. భక్తులకు రాజన్న ఆలయ ఆవరణలో ఎల్ ఈ డీ స్క్రీన్/ ప్రచారథంలో దర్శనం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ వీ టి ఏ డి ఏ వైస్ చైర్మన్ కలెక్టర్ ఎం హరిత ఎస్పీ మహేష్ బి గీతే ఆలయ అధికారులు పాల్గొన్నారు

# విగ్రహం కాదది - యుద్ధభూమి

మేకార్తీ దినపత్రిక
అక్టోబర్ 15
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.




ఆరావళి వీరుడా
సాత్పురా సత్తువా
అన్నెముడి కేకతో
నిదుర లేచిన ఎవరెస్ట్‌వా ???
నీవొక వ్యక్తివా!
నీవొక యుక్తివా!
నీవొక సమతా శక్తివా!
వొక సాహస విముక్తివా!
నీ పేరింటే అందలాలు పడుతుంది
హస్తినాపురి
అదిరదిరి పడుతుంది
వర్ణాపురి
ధార్‌లా నువ్వు విస్తరించినా
పోరులా నువ్వు పోటెత్తినా
ఫిజికాన్‌లా నెత్తురుబికిన
హరికేన్‌వా!
టైఫూన్‌వా!
ఫెను తుఫానువా!
తరంగ ధ్వర్యానివా!!!
లూని నదిలో దిగిన శక్తి
మహి వాగులా సాగిన దీప్తి
నర్మదానది నడచిన దిక్కుగ
లక్షదీవులే లక్ష్యంగా
అండమాన్‌కు అండగా
మృత స్మారకాలు కాదు
సజీవ సాక్ష్యాలు
కావాలిప్పుడు.
హరప్పా రైతు నాయకా
మెహంజోదారోలో మొలకెత్తి
సుర్కుటోడాలో శూరుడవై
లోథాల్ మెరీలూహన్
వారసుడ్కెన
సిందాన్ నువ్వే కదా!
సూర్యుడ నువ్వే కదా!
పశుపతి నీవే కదా!
అమ్మతల్లి నీవే కదా!
అక్షరాలు కూర్చిన
అర్థాన్ని నేర్పిన
బొమ్మ లిపి కనిపెట్టిన
మానవ మనుగడ నేర్పిన
ఓ సిద్ధ సంప్రదాయవాదీ...
సింధు నాగరికత నీది
సాంఖ్య సిద్ధాంతం నీది
లోకాయతం నీది
చార్వాకం నీది
సిద్ధం, బుద్ధం నీదే! నీదే!

హస్తినాపురిలివిగ్రహం కాదది
- యుద్ధభూమిలి
ఆరావళి వీరుడా
సాత్పురా సత్తువా
అన్నెముడి కేకతో
నిదుర లేచిన ఎవరెస్ట్‌వా ???
నీవొక వ్యక్తివా!
నీవొక యుక్తివా!
నీవొక సమతా శక్తివా!
వొక సాహస విముక్తివా!
నీ పేరింటే అందలాలు పడుతుంది
హస్తినాపురి
అదిరదిరి పడుతుంది
వర్ణాపురి
ధార్‌లా నువ్వు విస్తరించినా
పోరులా నువ్వు పోటెత్తినా
ఫిజికాన్‌లా నెత్తురుబికిన
హరికేన్‌వా!
టైఫూన్‌వా!
ఫెను తుఫానువా!
తరంగ ధ్వర్యానివా!!!
లూని నదిలో దిగిన శక్తి
మహి వాగులా సాగిన దీప్తి
నర్మదానది నడచిన దిక్కుగ
లక్షదీవులే లక్ష్యంగా
అండమాన్‌కు అండగా
మృత స్మారకాలు కాదు
సజీవ సాక్ష్యాలు
కావాలిప్పుడు.
హరప్పా రైతు నాయకా
మెహంజోదారోలో మొలకెత్తి
సుర్కుటోడాలో శూరుడవై
లోథాల్ మెరీలూహన్
వారసుడ్కెన
సిందాన్ నువ్వే కదా!
సూర్యుడ నువ్వే కదా!
పశుపతి నీవే కదా!
అమ్మతల్లి నీవే కదా!
అక్షరాలు కూర్చిన
అర్థాన్ని నేర్పిన
బొమ్మ లిపి కనిపెట్టిన
మానవ మనుగడ నేర్పిన
ఓ సిద్ధ సంప్రదాయవాదీ...
సింధు నాగరికత నీది
సాంఖ్య సిద్ధాంతం నీది
లోకాయతం నీది
చార్వాకం నీది
సిద్ధం, బుద్ధం నీదే! నీదే!
హస్తినాపురిజి
మగధ, మల్ల, శిభి
క్షుద్ర, మూషిక
రాజ్యాల వారసుడివా!
రాచరికపు ఛాయలు
రవి కాంచని జ్ఞాన వీచికలు
ఎన్నెన్నో మేమెరుగని
సుగుణాలు
చారిత్రక, నైతిక
భౌతిక, తాత్విక
ఆర్థిక, రాజకీయ
అంగాల రంగులను
విడమర్చి, విశదపర్చి
తన జనాలకు చెప్పిన మహర్షి
నిబద్ధతకుజి
కొలబద్ద లేదు కదా
నీకున్న ఓర్పు
భూమాత కెక్కడిది
తథాగతుని తత్వమది...
పులిపంజా విసరకుంటే
పదును తగ్గినట్లు కాదు.
పొట్టేలు వెనకడుగేస్తే
పోరు ఆగినట్లు కాదు కదా!
నిశ్శబ్దం మరణ శయ్య కాదు
అదొక రణ (రంగ) శయ్య
స్తబ్ధతలో కూడా ఎలర్ట్‌గా
ఉండేవాడే కదా! నిజమైన
లీడర్.
సైనికుడంటే నిశ్శబ్దం
రణమన్నా కూడా నిశ్శబ్దమే
మరణంలో రణం దాగుంది
రణంలో అలజడి నిద్రిస్తుంది
నదిలో ఎడారులు నిద్రిస్తాయి
ఎడారిలో నదులు
దాగుంటాయి.
ఆకలి కూడా నిశ్శబ్దమే
ఆవేశం కూడా నిశ్శబ్దమే
పోరాటం కూడా నిశ్శబ్దమే
జనన మరణాలే అలజడి...
నిశ్శబ్దం ఒక పోరాటం
వేగం కన్నా వేమరపాటు
ప్రమాదం
పోరుకన్నా పారిపోవడం
ప్రమాదం
పొగరు తనం
పోరు తనం
కోడె తనం
రేసుతో తాచులా
న్యాయంలో త్రాసులా
అన్యాయానికి ఏకులా
ఎదురు నిబద్ద బాకులా
అమ్మా భీమా భాయీ
పులి బిడ్డను కన్నందుకు
మేథను పోగేసి పోగేసి
కన్నందుకు
జాతి రక్షకుడికి
జన్మనిచ్చినందుకు
నీ పాదాలకు వందనమమ్మా!!
ఆ బిడ్డ తలనిమిరిన
మీ చల్లని చేతులకు వందనం
రాంజీ సక్పాల్
బాబాను నీ భుజాలపై
మోసిన నీ పాదాలకు
వందనం
మీ రెండు చేతులు అడ్డుపెట్టి
మీరు నిలిపి కాపాడిన దీపం
మా గుడిసెలో దివ్య జ్యోతిగ
వెలిగింది
అందుకు మీకు
పాదాభివందనం.
దివోదాసు దేశ ద్రోహం.
సుదాసుడి నమ్మక ద్రోహం
అంభి విశ్వాస ఘాతుకం
వస్సఖ నికృష్ట ఎత్తు
మను కుతంత్ర వాదం
పుష్యమిత్రుడి రాజద్రోహం
నీ హృదిని తొలిచాయేమో!!!
తుర్వశ, పుర, గాంగు
అజ, సూత, శృత, పృదు
సింధు, శివ, మత్స్య, భలాను
నీ పూర్వ వారసుని తెలిసి
ఎంతగా పొంగిపోయావో
కదా!
జంభువుని రణన్నీతి
చుర్మి పిడికత్తి వేడి
భరతుని పోరుకేక
మహామల్లుని పౌరుషాగ్ని
పులహస్త్యుని ఆదితత్వం
మరీచ మహర్షి ఆధ్యాత్మం
చండాలుని భౌతిక వాదం
కపిలుని సాంఖ్యశాస్త్రం
నీలో ఉరకలెత్తినాయేమో!!!
బలి చక్రవర్తి త్యాగనిరతి
శిభి చక్రవర్తి సమన్యాయం
హిరణ్యాక్షుని రాజనీతి
హిరణ్య కశ్యపుని ధర్మనీతి
జరాసంధుని గుండె ధైర్యం
చక్రవర్తుల వారసత్వం
పుణికి పుచ్చుకున్న ధీరత్వం.
తాత్వికులు, విజ్ఞులు
యోధులు, ధర్మాత్ములు
మేథావులు, న్యాయ నిర్ణేతలు
ఇందరి వారసుడివా!
వారందరి దీవెన రూపానివా!
వజ్రాయనాన్ని ఒడిసిపట్టి
ఖండాంతర వినువీధుల్లో
వెలుగెత్తిన విజ్ఞాన వీచికలు
పోటెత్తిన విన్యాసాల గనివా!
మగధ, మల్ల జాతుల
గత వైభవాన్ని
నెమరేసుకుంటూ
తిరిగి దాన్ని పునర్
నిర్మించాలని
తపించి, తపించి తనువు
చాలించిన ధీరుడా!
ప్రపంచ అఖండ జ్ఞాన
తేజుడా!
హస్తినాపురికి నిజమైన
వారసుడా!
నాడు అవని పాలించిన
వీరుడవు.
నేడు ఆకలితో కేకలేస్తున్న
ధీరుడవు
రేపు భరత భూమిని శాసించే
ఏలికవు ...
మగధ, మల్ల, శిభి
క్షుద్ర, మూషిక
రాజ్యాల వారసుడివా!
రాచరికపు ఛాయలు
రవి కాంచని జ్ఞాన వీచికలు
ఎన్నెన్నో మేమెరుగని
సుగుణాలు
చారిత్రక, నైతిక
భౌతిక, తాత్విక
ఆర్థిక, రాజకీయ
అంగాల రంగులను
విడమర్చి, విశదపర్చి
తన జనాలకు చెప్పిన మహర్షి
నిబద్ధతకుజి
కొలబద్ద లేదు కదా
నీకున్న ఓర్పు
భూమాత కెక్కడిది
తథాగతుని తత్వమది...
పులిపంజా విసరకుంటే
పదును తగ్గినట్లు కాదు.
పొట్టేలు వెనకడుగేస్తే
పోరు ఆగినట్లు కాదు కదా!
నిశ్శబ్దం మరణ శయ్య కాదు
అదొక రణ (రంగ) శయ్య
స్తబ్ధతలో కూడా ఎలర్ట్‌గా
ఉండేవాడే కదా! నిజమైన
లీడర్.
సైనికుడంటే నిశ్శబ్దం
రణమన్నా కూడా నిశ్శబ్దమే
మరణంలో రణం దాగుంది
రణంలో అలజడి నిద్రిస్తుంది
నదిలో ఎడారులు నిద్రిస్తాయి
ఎడారిలో నదులు
దాగుంటాయి.
ఆకలి కూడా నిశ్శబ్దమే
ఆవేశం కూడా నిశ్శబ్దమే
పోరాటం కూడా నిశ్శబ్దమే
జనన మరణాలే అలజడి...
నిశ్శబ్దం ఒక పోరాటం
వేగం కన్నా వేమరపాటు
ప్రమాదం
పోరుకన్నా పారిపోవడం
ప్రమాదం
పొగరు తనం
పోరు తనం
కోడె తనం
రేసుతో తాచులా
న్యాయంలో త్రాసులా
అన్యాయానికి ఏకులా
ఎదురు నిబద్ద బాకులా
అమ్మా భీమా భాయీ
పులి బిడ్డను కన్నందుకు
మేథను పోగేసి పోగేసి
కన్నందుకు
జాతి రక్షకుడికి
జన్మనిచ్చినందుకు
నీ పాదాలకు వందనమమ్మా!!
ఆ బిడ్డ తలనిమిరిన
మీ చల్లని చేతులకు వందనం
రాంజీ సక్పాల్
బాబాను నీ భుజాలపై
మోసిన నీ పాదాలకు
వందనం
మీ రెండు చేతులు అడ్డుపెట్టి
మీరు నిలిపి కాపాడిన దీపం
మా గుడిసెలో దివ్య జ్యోతిగ
వెలిగింది
అందుకు మీకు
పాదాభివందనం.
దివోదాసు దేశ ద్రోహం.
సుదాసుడి నమ్మక ద్రోహం
అంభి విశ్వాస ఘాతుకం
వస్సఖ నికృష్ట ఎత్తు
మను కుతంత్ర వాదం
పుష్యమిత్రుడి రాజద్రోహం
నీ హృదిని తొలిచాయేమో!!!
తుర్వశ, పుర, గాంగు
అజ, సూత, శృత, పృదు
సింధు, శివ, మత్స్య, భలాను
నీ పూర్వ వారసుని తెలిసి
ఎంతగా పొంగిపోయావో
కదా!
జంభువుని రణన్నీతి
చుర్మి పిడికత్తి వేడి
భరతుని పోరుకేక
మహామల్లుని పౌరుషాగ్ని
పులహస్త్యుని ఆదితత్వం
మరీచ మహర్షి ఆధ్యాత్మం
చండాలుని భౌతిక వాదం
కపిలుని సాంఖ్యశాస్త్రం
నీలో ఉరకలెత్తినాయేమో!!!
బలి చక్రవర్తి త్యాగనిరతి
శిభి చక్రవర్తి సమన్యాయం
హిరణ్యాక్షుని రాజనీతి
హిరణ్య కశ్యపుని ధర్మనీతి
జరాసంధుని గుండె ధైర్యం
చక్రవర్తుల వారసత్వం
పుణికి పుచ్చుకున్న ధీరత్వం.
తాత్వికులు, విజ్ఞులు
యోధులు, ధర్మాత్ములు
మేథావులు, న్యాయ నిర్ణేతలు
ఇందరి వారసుడివా!
వారందరి దీవెన రూపానివా!
వజ్రాయనాన్ని ఒడిసిపట్టి
ఖండాంతర వినువీధుల్లో
వెలుగెత్తిన విజ్ఞాన వీచికలు
పోటెత్తిన విన్యాసాల గనివా!
మగధ, మల్ల జాతుల
గత వైభవాన్ని
నెమరేసుకుంటూ
తిరిగి దాన్ని పునర్
నిర్మించాలని
తపించి, తపించి తనువు
చాలించిన ధీరుడా!
ప్రపంచ అఖండ జ్ఞాన
తేజుడా!
హస్తినాపురికి నిజమైన
వారసుడా!
నాడు అవని పాలించిన
వీరుడవు.
నేడు ఆకలితో కేకలేస్తున్న
ధీరుడవు
రేపు భరత భూమిని శాసించే
ఏలికవు ...

## నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు..

**- ప్రభుత్వం పునరాలోచించాలి..**
**- జి అనురాధ..**
**- కార్మిక శాఖ బోర్డు మెంబర్ కు వినతి పత్రం..**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 15 హైదరాబాద్.
కార్మిక సంక్షేమాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు ప్రభుత్వం టెండర్లు పిలిచిందని, రాష్ట్రంలోని 26 లక్షల భవన, ఇతర నిర్మాణ కార్మికుల మెడకు ఉరితాడు బిగించటాన్ని ప్రభుత్వం మానుకోవాలని, సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలపై పునరాలోచన చేయాలనీ భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షురాలు జి అనురాధ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం చిక్కడపల్లిలోని కార్మిక శాఖ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి కార్మిక శాఖ బోర్డు మెంబర్ ప్రమోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ. నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని మానుకోవాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 28 లక్షల మందికి పైగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులున్నారు. వీరిపై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులను పరిగణలోకి తీసుకుంటే రాష్ట్రంలో కోటిన్నర మంది వరకు ఉంటారనీ అన్నారు. కార్మికుల పోరాటాల ఫలితంగా 1996లో భవన నిర్మాణ కార్మికుల చట్టం వచ్చిందనీ, భవన, ఇతర నిర్మాణాలలో పనిచేస్తున్న 37 రకాలైన కార్మికుల సంక్షేమానికి సంబంధించి 12రకాలైన సంక్షేమ పథకాలు భవన నిర్మాణ సంక్షేమబోర్డు ద్వారా అమలు చేయబడుతున్నాయి అని తెలిపారు. బయట రాష్ట్రాలలో అమలు జరుగుతున్న మెరుగైన పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలుచేసేందుకు ప్రయత్నం చేయాల్సిన ప్రభుత్వం ఉన్న సంక్షేమ పథకాలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడానికి



ప్రయత్నించటం కార్మిక వ్యతిరేకమైందన్నారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాలు, అనారోగ్యం తదితర అనేక కారణాలతో సంక్షేమ బోర్డు పథకాల అవసరాల కోసం క్లెయిములు చేసుకుంటే ఆ క్లెయిములను సత్వరమే పరిష్కరించకుండా తీవ్ర జాప్యం జరుగుతున్నదన్నారు. సుమారు మూడు లక్షల దరఖాస్తులు మన రాష్ట్రంలో పెండింగ్లో ఉండటం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేసి భవన నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఢిల్లీ, హర్యానా, కేరళ, అష్టకనాడు, పంజాబ్, కర్ణాటక తదితర బయట రాష్ట్రాలలో మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేయబడుతున్న తరహాలో మన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జి పటేల్, రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్, మధు, నాగేశ్వరరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ద్రోణం రాజు రవికుమార్....

**బ్రాహ్మణులను సంఘటితం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచన....**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 15 హైదరాబాద్



అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ గా నూతనంగా ఎన్నికైన ద్రోణంరాజు రవి కుమార్ బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, సమాచార శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవి కుమార్ ను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు ఫెడరేషన్ కార్యకలాపాలను మరింత క్రియాశీలకం చేయాలన్నారు. బ్రాహ్మణులను సంఘటితం చేసి అన్ని రంగాల్లోనూ సాధికారత సాధించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. బ్రాహ్మణులను సంఘటితం చేసి సాధికారత సాధించాలని, అదే సమయంలో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. పదిహేనేళ్ల విరామం తదుపరి తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికి జాతీయ సెక్రటరీ జనరల్ పదవి దక్కడం శుభపరిణామమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, పలువురు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి సెల్యూట్ కొట్టిన నటి, బిగ్ బాస్ 9 కాంటెస్టెంట్ ఫ్లోరా శైని

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 15 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



ఫ్లోరా శైని మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లాంటి గొప్ప కార్యక్రమం తీసుకొచ్చి కోట్లాది మొక్కలు నాటడం గొప్ప విషయం అన్నారు. పేరులోనే ఫ్లవర్ ఉంది అని మొక్కలు అంటే చాలా ఇష్టం అని అన్నారు. కాంక్రీట్ జంగల్ అయింది చెట్లు అంతరించి పోతున్న తరుణంలో ఇలాంటి కార్యక్రమం రేపటి తరాలకు మంచి ఆక్సీజన్, మంచి ప్రకృతి ని అందచేసేలా పని చెయ్యడం గొప్ప విషయం అన్నారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్ ఫ్లోరా కి మొక్కను మరియు వృక్ష వేదం పుస్తకాన్ని అందచేయడం జరిగింది. ఇంతటి గొప్ప కార్యక్రమం ఒక యజ్ఞం లా ప్రతీ ఒక్కరిని మమేకం చేస్తూ ప్రకృతి కోసం పని చేస్తున్న ప్రకృతి ప్రేమికులు సంతోష్ కుమార్ కి సెల్యూట్ చేసారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com